పాత గాజువాక జంక్షన్ విస్తరణకు శ్రీకారం

- రూ.45 లక్షలతో ఆధునికీకరణకు భూమి పూజ
- 66, 67 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: పాతగాజువాక జంక్షన్ ఆధునికీకరణకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. రూ.45 లక్షల వ్యయంతో ఈ పనిని చేపట్టనున్నారు. జంక్షన్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా రోడ్లను విస్తరించి ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ జంక్షన్‌లో జాతీయ రహదారితో పాటు కొత్తగాజువాక మెయిన్ రోడ్, జాతీయ రహదారి కణితి రోడ్లను అనుసంధానించే 60 అడుగుల రోడ్డులో నిరంతరం భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దీంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఒక రోడ్డులో నుంచి మరో రోడ్‌లోకి వాహనాలు వెళ్తున్న సమస్యంలో సిగ్నలింగ్ దృష్ట్యా కొద్దిపాటి సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. దీన్ని పరిష్కరించాలంటే జంక్షన్‌ను విస్తరించడంతో పాటు ఆధునికీకరించడమే మార్గమని ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే సూచించారు. వారి సూచనలను పరిశీలించిన ఎమ్మెల్యే వాటికనుగుణంగా జంక్షన్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ పనులను ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్లు ఉరుకూటి చందు, పల్లా శ్రీనివాసరావు, మహ్మద్ ఇమ్రాన్, ఎ.జె.స్టాలిన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

66వ వార్డులో రూ.1.30 కోట్లతో ..

జీవీఎంసీ 66వ వార్డులో సుమారు రూ.కోటి 30 లక్షలతో చేపట్టనున్న వివిధ పనులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి భూమిపూజ చేశారు. ఇందిరా కాలనీలో నూతన కల్వర్టు, కణితి రోడ్‌లోని కబరస్తాన్ వద్ద కల్వర్టు ఆధునికీకరణతో పాటు మరిన్ని ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, దుబాయ్‌బాషా, జగదీష్‌రెడ్డి, పెదిరెడ్ల ఈశ్వరరావు, షఫీ, షేక్ ఆశ, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

67వ వార్డులో రూ.45 లక్షలతో ఆర్‌సీసీ డ్రైనేజీల నిర్మాణం

జీవీఎంసీ 67వ వార్డులోని వివిధ కాలనీల్లో రూ.45 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బొజ్జన్నకొండ, పంతులుగారి మేడ, పాతగాజువాకలలో ఆర్‌సీసీ డ్రైన్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, నాయకులు పల్లా పెంటారావు, చిత్రాడ అప్పారావు, రాజేష్, కామినాయుడు, అన్నపూర్ణ, లక్ష్మి, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

68వ వార్డులో ఇళ్ల పట్టాల పంపిణీ


లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్న లతీష్

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో ఎక్కడా ఇల్లు లేని పేదవాడు ఉండకూడదనేదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అభిమతమని వైఎస్సార్ సీపీ 68వ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ అన్నారు. అందుకే అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు కేటాయిస్తున్నారని అన్నారు. వార్డు పరిధిలోని గుడివాడ అప్పన్న కాలనీలో కొత్తగా మంజూరైన 25 మంది ఇంటి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు ముస్లిం, మైనార్టీ వర్గాలకు సొంతింటి కలను సార్థకం చేసిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర సంఘం డైరెక్టర్ గుర్రం రాజేష్, గుర్రం త్రినాథ్, అమ్మాజీ, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతదేహం గుర్తింపు


పెనుమర్తి హరిబాబు మృతదేహం

అక్కిరెడ్డిపాలెం: పాతగాజువాక కూడలిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. స్థానికుల సమాచారంతో రోడ్డు పక్కన మృతదేహాన్ని కనుగొన్నామని, ఆధారాలను బట్టి మృతుడిని పెనుమర్తి హరిబాబు (63)గా గుర్తించామని గాజువాక ఎస్ఐ కె.సతీష్ తెలిపారు. మృతుడు నీలం రంగు ఫుల్‌హ్యాండ్స్ షర్ట్, ఖాకీ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. మృతుని సంబంధీకులు గాజువాక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

కలాసీలకు వస్త్రాల పంపిణీ


కలాసీలకు వస్త్రాలను అందజేస్తున్న నితీష్‌రెడ్డి

గాజువాక: గాజువాకలోని కలాసీలకు గాజువాక వర్తక సంఘం ఆధ్వర్యంలో వస్త్రాలను పంపిణీ చేశారు. వర్తక సంఘం గౌరవాధ్యక్షుడు తిప్పల నితీష్‌రెడ్డి చేతుల మీదుగా 140 మంది కలాసీలకు సోమవారం వీటిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు పూసర్ల వెంకటేష్, పి.శంకరరావు, పి.విశ్వేశ్వరరావు, పి. విశ్వేశ్వరరావు, కలాసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎఫ్‌బీఎస్ ఎన్నికల ప్రచారం


భెల్ ప్రధాన గేటు వద్ద ప్రచారం చేస్తున్న ఇంటక్, సిటూ అభ్యర్థులు

అక్కిరెడ్డిపాలెం: భెల్‌లో ఈ నెల 11న జరగనున్న ఫ్యామిలీ బెనిఫిట్ సొసైటీ (ఎఫ్‌బీఎస్) ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ అభ్యర్థులు ఎస్.అప్పారావు, జి.దేముడు విజయాన్ని ఆకాంక్షిస్తూ సంస్థ ప్రధాన గేటు వద్ద ప్రచారాలు చేపట్టారు. ఇరు యూనియన్లకు చెందిన ఉరుకూటి బాబూరావు, జి.టి.పి.ప్రకాష్, విజయ్ కుమార్, వి.ఆనందరావు, ఎస్.జగన్నాధరావు, సీతంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణకు స్వస్తి పలికే వరకు ఉద్యమం


దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయానికి స్వస్తి పలికే వరకు తమ ఉద్యమాలు కొనసాగుతాయిని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన ఉక్కు రిలే నిరాహారదీక్షలో 697వ రోజు, సోమవారం కోక్ ఓవెన్ డిపార్ట్‌మెంట్ కార్మికులు కూర్చొన్నారు. గుంటూరు జిల్లాకు చెందిన శ్రీజయ ఆంధ్రశ్రీమహాదేవ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్మికులను ఉదేశించి పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.ఆయోధ్యరామ్, ఎస్.రామచంద్రరావు, జె.రామకృష్ణ, యు.రామస్వామి, వి.శ్రీనివాసరావు, విల్లా రామ్మోహనకుమార్, డి.వి. రమణారెడ్డి, సీహెచ్.సన్యాసిరావు, కె.పరంధామయ్య, డి.శ్రీనివాస్, గుమ్మడి నరేంద్ర తదితరులు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు వినూత్న రీతిలో పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించడమే కాక, ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ ప్లాంటును నష్టాల ఊబిలోకి నెట్టే ప్రయత్నం యాజమాన్యం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఆపాలని హితవు పలికారు. ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక సెగ తగిలేలా ఈ నెల 30న జరుపె తలపెట్టిన ఉక్కు ప్రజాగర్జన యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె.బాబూరావు, తాండ్ర కనకరాజు, సుబ్బారావు, ఎల్లారావు, కె.ఆనంద్‌కుమార్, టి.వి.కె. రాజు, పల్లా పెంటారావు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి ఆటోనగర్ సమస్యలు


రామలింగేశ్వర రాజుతో ఐలా చైర్మన్ రఘు, కార్యదర్శి సత్యనారాయణ

అక్కిరెడ్డిపాలెం: పారిశ్రామిక ప్రాంతం ఆటోనగర్‌లో ప్రధాన సమస్యలను ఐలా ప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆటోనగర్ ఐలా చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి (రఘు), కార్యదర్శి చీకటి సత్యనారాయణ అమరావతిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ సృజనను సోమవారం కలిశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం, ఆటోనగర్ ఆర్చ్ నుంచి శ్రీనగర్ ఆర్చ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తయేలా చూడాలని కోరారు. పరిశ్రమల శాఖ చీఫ్ ఇంజినీర్ ఎం.వి.ఆర్.వివేకానంద రెడ్డిని, ఈడీ ఎం.శేషగిరిని, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ ఎ.రామలింగేశ్వర రాజును ఐలా ప్రతినిధులు కలిశారు. కార్యక్రమంలో ఐలా మెంబర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి


స్థానికులను సమస్యలడిగి తెలుసుకుంటున్న దామా సుబ్బారావు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డులో సమస్యల సత్వర పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు తెలిపారు. బాలాజీనగర్ వాసుల పిలుపు మేరకు స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పర్యటిస్తానని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మెడికల్ బాబు, శ్రీనివాస్‌పట్నాయక్, వరలక్ష్మి, అల్లావుద్దీన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు


గ్రామస్తులతో మాట్లాడుతున్న ధర్మాల శ్రీను

పెదగంట్యాడ: యారాడ గ్రామాన్ని వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని వైఎస్సార్ సీపీ 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ప్రజలు తాగునీటి సమస్య కారణంగా సతమతమవుతున్నారని, భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు ఉప్పు నీరు వస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఏఈ రాజ్‌కుమార్‌తో కలసి ధర్మాల శ్రీను యారాడలో సోమవారం పర్యటించారు. అక్కడి పరిస్థితిని ఏఈకి వివరించారు. స్పందించిన ఏఈ తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి అమర్‌నాథ్‌ను కలిసి రేషన్ డీలర్లు


ఫైల్‌ను పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్

అక్కిరెడ్డిపాలెం: తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు రేషన్ డీలర్లు విజ్ఞప్తి చేశారు. 68వ వార్డు మిందిలోని ఆయన నివాసంలో సోమవారం మంత్రిని కలిశారు. రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు పి.చిట్టి రాజు మాట్లాడుతూ డీలర్లకు ప్రస్తుతం వర్తిస్తున్న కమీషన్‌పై రూ.2 రూపాయలు పెంచాలని డిక్లరేషన్ కమిటీ ఇచ్చిన రిప్రెజెంటేషన్ ఫైల్‌ను మంత్రికి అందజేశారు. ఫైల్‌ను పరిశీలించిన మంత్రి , సమస్యపై సంబంధిత శాఖా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో విశాఖ నగర 1, 2, 3, గాజువాక డీలర్లు ఉన్నారు.

‘హిందుజా’ నిర్వాసితులకు న్యాయం చేయాలని వినతి

పెదగంట్యాడ: హిందుజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు న్యాయం చేయాలని నిర్వాసితుల కమిటీ సభ్యుడు కాకి బాబు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో హిందుజా యాజమాన్య తీరుపై ఫిర్యాదు చేశారు. 300 మందికి ఉపాధి కల్పిస్తామని, 96మందికి మాత్రమే ఉద్యోగాలిచ్చారన్నారు. నిర్వాసితుల కమిటీతో సంబంధం లేకుండా యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. హిందుజా యాజమాన్యం స్పందించి, నిర్వాసితులకు ఉపాధి కల్పించడంతో పాటు కాలుష్య సమస్య లేకుండా చూడాలని కోరారు.

మహిళలకు ముగ్గుల పోటీలు నేడు

పెదగంట్యాడ: సంక్రాంతి పండగను పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో మహిళలకు ఈ నెల 10న ముగ్గులు, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్ తదితర పోటీలను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. 65వ వార్డు ఇండోర్ స్టేడియంలో మంగళవారం ఉదయం 10గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. పోటీల పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఆసక్తి గలవారు ఉదయం 9.30 గంటలకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శశిధరన్ పిళ్లై, పేర్ల అప్పారావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

కోక్‌ఓవెన్స్‌లో లేత్ మెషీన్ ప్రారంభం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కోక్‌ఓవెన్స్ మెకానికల్ ఏరియా రిపేర్ షాప్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన లేత్ మెషీన్ సోమవారం ప్రారంభమైంది. కోక్‌ఓవెన్స్ విభాగాధిపతి పి.కె. మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ మెషీన్ ద్వారా విభాగానికి అవసరమైన విడి భాగాల తయారీ సులభతరం అవుతుందన్నారు. దీనిని అధికారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెకానికల్ ఇన్‌చార్జి జీఎం బి.టి. నాయక్, జీఎంలు జి.బి. శ్రీనివాసరావు, వై.వి.ఆర్. శ్రీనివాస్, బి. కోటేశ్వరరావు, ఎస్.కె. రౌత్, కార్మిక నాయకులు కొమ్ము ప్రసాదరావు, టి. కనకరాజు, నర్సింగరావు, భాస్కరరావు, డీజీఎంలు మురళీకృష్ణ, ఆర్.ఎ. బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు అభినందనలు

అగనంపూడి: శిష్టకరణం రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన శేఖరమంత్రి శ్రీనివాసరావును శిష్టకరణం కార్పొరేషన్ చైర్‌పర్సన్ కంటి మహంతి అనూష శ్రీధర్ పట్నాయక్ అభినందించారు. విశాఖ నగరంలో ఆదివారం నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 88వ వార్డు వెదుళ్లనరవకు చెందిన శ్రీనివాస్‌ను ఆ పదవికి ఎనుకున్నారు. నూతన కమిటీ ప్రతినిధులను సంఘం నాయకులు అభినందించారు.

క్రీడలు - శిక్షణ

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


నరసింగరావును అభినందిస్తున్న నిర్వాహకులు

అగనంపూడి: జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు అగనంపూడి నిర్వాసిత కాలనీ దిబ్బపాలేనికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు చట్టి నరసింగరావు అర్హత సాధించారు. ఇటీవల గుంటూరు జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 30 సంవత్సరాల పైబడిన వయసు విభాగంలో నరసింగరావు మూడు పతకాలు సాధించి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 4 వందల మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 5 కిలోమీటర్ల నడక పందెం, వంద మీటర్ల పరుగు పందేల్లో రజత పతకాలు సాధించినట్టు నరసింగరావు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 16నుంచి మూడు రోజుల పాటు హర్యానాలోని చండీఘర్‌లో నిర్వహించనున్నటు తెలియజేశారు.

కాంట్రాక్టు కార్మికుల టోకెన్ సమ్మె


ఆందోళన నిర్వహిస్తున్న వాటర్ సప్లై కార్మికులు

గాజువాక: జీవీఎంసీ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు సోమవారం ఒకరోజు టోకెన్ సమ్మె నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌పై పారిశుద్ధ్య విభాగం, నీటి సరఫరా, యూజీడీ, వెటర్నరీ, ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులతో పాటు క్లాప్ డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఆందోళనకు దిగారు. సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు ఈ నెల 12న చర్చలకు ఆహ్వానించడంతో సమ్మె విరమించారు. సమ్మె నేపథ్యంలో జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

ప్రజా సంకల్పయాత్ర చరిత్రాత్మకం

- ప్రతిపక్ష నేతగా ప్రజల కష్టాలు తెలుసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి
- సీఎంగా అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమ పథకాల అమలు
- జనహృదయ విజేతగా సుస్థిర స్థానం
- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర చరిత్రత్మాకమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసి, నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక బీసీ రోడ్డులోని టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేశారన్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు సాగిన ఈ యాత్రలో ప్రతి పేదవాడి గోడు ఆయన విన్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమాన్ని కాంక్షించి ఎన్నో పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని వివరించారు. ఇప్పటికే 95శాతం సంక్షేమ పథకాలను అమలు చేశారని, భవిష్యత్తులో మరిన్ని అమలు చేయనున్నారని తెలిపారు. ఇటువంటి ముఖ్యమంత్రికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మార్టుపూడి పరదేశి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్ రాజాన రామారావు, వార్డు అధ్యక్షులు కోమటి శ్రీనివాసరావు, ధర్మాల శ్రీను, దొడ్డి రమణ, సిరట్ల వాసు, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గొందేశి వెంకటరమణారెడ్డి, బొడ్డ గోవింద్, ఎన్నేటి రమణ, జోసెఫ్, పూర్ణానంద శర్మ, మంత్రి శంకరనారాయణ, పిట్టారెడ్డి, ఏకుల వెంకటేష్ గౌడ్, మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

- స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో సెంట్రల్ స్టోర్స్ యూనియన్ పాయింట్ వద్ద సోమవారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వై. మస్తానప్ప, పిట్టారెడ్డి, ఎన్నేటి రమణ, బొడ్డ గోవింద, డి. పుల్లారావు, జి. అప్పలరాజు, నమ్మి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: 70వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాలఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, బాబులునాయుడు, భద్రం , భూషణం, పల్లా రమణ, గోపి, జనార్దన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల దీక్ష విరమణ


నిమ్మరసం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి, వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవన్‌రెడ్డి

పెదగంట్యాడ: ఉక్కు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నడుపూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో గాంధీపార్కు ఎదుట చేపట్టిన 24 గంటల నిరాహారదీక్ష సోమవారం ముగిసింది. దీక్షలో కూర్చున్న మంత్రి గోపీ, జగదీష్, ప్రసాద్, పి. గోపీ, గోవింద్, రాంబాబు, అప్పలరాజు, శ్రీను, భానుకిరణ్ తదితరులకు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా అడ్డుకునేందుకు ఎన్ని పోరాటాలైనా చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

16న బౌద్ధ మేళా


బౌద్ధ మేళా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: అనకాపల్లిలోని బుద్ధుని కొండపై ఈ నెల 16న నిర్వహించనున్న బౌద్ధ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కోరారు. విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా మహాబోధి సొసైటీ అధ్యక్షుడు గుణుపూడి బాబు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆ రోజు ఉదయం బౌద్ధ పతాకావిష్కరణ ఉంటుందని తెలిపారు. కొండ ప్రవేశ ద్వారం నుంచి పంచశీల శాంతి యాత్రను నిర్వహించనున్నామని చెప్పారు. మయన్మార్ బౌద్ధ బిక్షువు వెనరబుల్ ఆయుపాల మహాథేరో, శ్రీలంక దేశ తెలుగు బౌద్ధ బిక్షువు వెనరబుల్ బోధిహీన్ బంతేజీ హాజరై దమ్మ సందేశం వినిపిస్తారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మార్టుపూడి పరదేశి, ధర్మాల శ్రీను, గొందేశి వెంకటరమణారెడ్డి, బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలి’


సమావేశంలో మాట్లాడుతున్న మల్లయ్య

ఉక్కునగరం: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని స్టీల్ డివిజన్ కేవీపీఎస్, ఏపీజీఎస్ స్టీల్ డివిజన్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. స్టీల్ సీఐటీయూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 2013లో అమల్లోకి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కాలపరిమితి 2023 నాటికి ముగుస్తుందన్నారు. దానిని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శాసనసభ సమావేశాలు నిర్వహించి సబ్‌ప్లాన్ కొనసాగించేలా చట్టం చేయాలన్నారు. టి.చిరంజీవి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఉక్కు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొడన్న, బయ్యే మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సత్యనారాయణ, వై.టి. దాస్, ఎల్.వి. రమణ, ఆర్. నరసింహ, రాజబాబు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ దరఖాస్తుకు సత్వర పరిష్కారం

- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు చర్యలు
- ఎమ్మెల్యే నాగిరెడ్డి


లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి అందిన ప్రతీ దరఖాస్తుకు సత్వర పరిష్కారం లభించేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన 67వ వార్డులో సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులను కలుసుకున్నారు. పథకాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వానికి అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, నాయకులు పల్లా పెంటారావు, రాజేష్, జి.లలిత, చిత్రాడ అప్పారావు, కామినాయుడు, చిప్పల అన్నపూర్ణ, లక్ష్మి, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.